
మనం
అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా
సోమవారం - 4 - ఆగస్టు - 2025 : పేజీలు 8

## కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు

### కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన అభ్యర్థులకు అభినందనలు తెలిపిన మంత్రి సవిత



**పెనుకొండ ఆగష్టు 3 మనంన్యూస్ :** కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖా మంత్రి సవితమ్మ అన్నారు .ఇటీవల విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల్లో పెనుకొండ నియోజకవర్గ వ్యాప్తంగా దాదాపు 25 మందికి పైగా సివిల్, ఏపీఎస్పీ కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందిన

మిగతా 2లో

# దంపెట్లకు 'శ్రీవెన్' విషం






- ✦ దుర్వాసన భరించలేకపోతున్న దంపెట్ల గ్రామస్తులు
- ✦ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ సొంత నియోజకవర్గంలో విష వాయువులతో రోగాల బారిన ప్రజలు
- ✦ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ఫ్యాక్టరీని మూసేఇంచిన అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకట్రామిరెడ్డి
- ✦ కూటమి ప్రభుత్వంలో తిరిగి తెరుచుకున్న ఫ్యాక్టరీ
- ✦ పరిశ్రమ యాజమాన్యానికి మంత్రి సత్య కుమార్ యాదవ్ అండ
- ✦ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పని తీరుపై అనుమానాలు

**అనంతపురం ఆగస్టు 3 మనం న్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా బత్తలపల్లి మండలం దంపెట్ల గ్రామం సమీపంలో ఉన్న శ్రీవెన్ ఎన్విరాన్ టెక్నాలజీస్ ఫ్యాక్టరీ నుంచి వచ్చే దుర్వాసన భరించలేక ఉన్నామని దంపెట్ల గ్రామస్తులు బాబోతున్నారు. అనంతపురం, కడప సర్వజన ఆస్పత్రుల నుంచి ఇక్కడికి వస్తున్న మెడికల్ వేస్ట్ ను కాల్ చేయ క్రమంలో విపరీతమైన దుర్వాసన వస్తున్నట్లు గ్రామస్తులు తెలిపారు. రాత్రి సమయంలో సేఫ్టీ నుంచి వస్తున్న వాసనతో ఇబ్బందులు పడుతున్నట్లు తెలిపారు. అయితే గ్రామస్తుల ప్రయోజనం కోసం గతంలో అప్పటి ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి ఈ ఫ్యాక్టరీని బందు చేయించినట్లు తెలిసింది. ప్రస్తుతం ఉన్న కూటమి ప్రభుత్వంలో ధర్మవరం నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ సహకారంతో

మిగతా 2లో



ఆంధ్రప్రదేశ్ వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న ధర్మవరం నియోజకవర్గంలోని బత్తలపల్లి మండలం దంపెట్ల గ్రామంలో శ్రీవెన్ ఎన్విరాన్ టెక్నాలజీస్ ఫ్యాక్టరీ నుంచి వెలువడుతున్న విషవాయువులు ప్రజల ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తున్నాయి. విషం చిమ్ముతున్న ఈ ఫ్యాక్టరీ యాజమాన్యానికి వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ అండదండలు ఉన్నాయనే ప్రచారం సాగుతోంది. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి తన సొంత నియోజకవర్గంలో ప్రజల ఆరోగ్యాన్ని హరించే విషవాయువులను వెదజల్లుతున్న ఫ్యాక్టరీ యాజమాన్యానికి అండగా ఉండి గతంలో మూతపడిన ఈ కర్మాగారాన్ని తిరిగి ప్రారంభించడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.


## మండలంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆర్ఎంపీలు



**బొమ్మనహల్ ఆగస్టు 3 మనంన్యూస్ :** మండల వ్యాప్తంగా గ్రామీణ ప్రాంతాల్లో ఆర్ఎంపీలు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నారు. గతంలో గ్రామానికి ఒక్క ఆర్ఎంపీ వైద్యుడు ఉంటే గగనం. అలాంటిది ప్రస్తుతం ఒకరు లేదా ఇద్దరు అంతకుమించే. వీరు చదివింది చారెడు.. కానీ వీరు చేసే చికిత్సలు మాత్రం బారెడు.. అనేలా ఉంటున్నాయి. పేదల అవగాహన లేమిని ఆసరాగా తీసుకుంటున్నారు. ఆర్ఎంపీలు చేసే చికిత్సలు పెద్ద పెద్ద చదువులు చదివిన డాక్టర్లు కొన్ని సమయాల్లో చేయాలంటేనే జంకుతారు. అలాంటిది వీరు ఆపరేషన్లు మినహా అన్ని రోగాలకు చికిత్స చేస్తున్నారు. చిన్నపాటి దగ్గు, జలుబు, జ్వరంతో వస్తే చాలు ఏకంగా పరిమితికి మించి ఎక్కువ మోతాదులో సూది మందు, యాంటీబయటిక్స్ టాబ్లెట్,సెలీన్ బాటిల్స్ ఇస్తూ ప్రాణాల మీదికి తెస్తున్నారు. కొన్ని సందర్భాల్లో వీరిచ్చే వైద్యం వికటించి మండలంలో పలు గ్రామాలలో గతంలో ప్రాణాలను కోల్పోయిన దాఖలాలు చాలా ఉన్నాయి. అయినవారు ఏమాత్రం తగ్గకుండా తమకు తోచిన చికిత్స చేసి రోగుల నుండి మూడు పువ్వులు ఆరు కాయల వ్యాపారంగా కొనసాగిస్తూ పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్నఆర్ఎంపీలు.వీరు ఆయా దవఖానాల్లో కొన్ని రోజులపాటు వైద్యం నేర్చుకుని( సహాయకులుగా పనిచేసి) తర్వాత ఏదో గ్రామాన్ని ఎంచుకుని అక్కడ పేరుకు

మిగతా 2లో

- ▪ డోస్ పెరుగుతోంది...ప్రాణాలు కోల్పోతున్న అమాయకులు
- ▪ అడ్డ దార్లు... గ్రామీణ ప్రాంతాలే
- ▪ చెలరేగిపోతున్న ఆర్ఎంపీ,పిఎంపీలు
- ▪ మండల వ్యాప్తంగా ఒక్కో గ్రామానికి ఒకరూ లేదా ఇద్దరు
- ▪ ప్రథమ చికిత్స కు బదులు ఏకంగా శస్త్ర చికిత్సలు
- ▪ అంటిబయాటిక్ ఇంజక్షన్, బాటిల్స్, మాత్రలు
- ▪ వచ్చిరాని వైద్యంతో పోతున్న రోగుల ప్రాణాలు
- ▪ డెంగ్యూ, మలేరియా సహా అన్ని పరీక్షలు నిర్వహణ
- ▪ వారి కోసమే ప్రత్యేకంగా పలు ల్యాబ్ లు ఏర్పాటు
- ▪ మామూలు మత్తులో ఆరోగ్య వైద్యశాఖ అధికారులు
- ▪ ప్రాణాల కోల్పోతున్న అమాయక ప్రజలు



## హలుకురులో బాబు షూరిటీ మోసం గ్యారంటీకి విశేష స్పందన

- ○ మోసం ద్రోహం చంద్రబాబుకు వెన్నతో పెట్టిన విద్య
- ○ మాజీ మంత్రి వైఎస్ఆర్సీపీ జిల్లా కన్వీనర్ ఉషశ్రీ చరణ్




**అమరాపురం,ఆగస్టు 03,మనం న్యూస్:** అమరాపురం మండలం,పంచాయతీ కేంద్రమైన హలుకూరు గ్రామంలో వైసీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హలుకురు కాంతరాజు అద్వర్యంలో ఆదివారం నిర్వహించిన బాబు షూరిటీ,మోసం గ్యారంటీ కార్యక్రమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించడం విశేషం. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మాజీ మంత్రి,శ్రీ సత్య సాయి జిల్లా వైఎస్ఆర్సీపీ కన్వీనర్ శ్రీమతి ఉషశ్రీ చరణ్,రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి వజ్రభాస్కర్ రెడ్డి,మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి మధుమతి రెడ్డి,మాజీ ఎమ్మెల్యే వైటి ప్రభాకర్ రెడ్డి,ఇంచార్జి ఈరలక్కప్ప, కుంచిటివక్కలిగా అనుబంధ విభాగం రాష్ట్ర అధ్యక్షుడు జి.రంగే గౌడ్,రొళ్ల జడ్పీటీసీ బి. అనంతరాజు,తదితర వివిధ పార్టీ అనుబంధ విభాగల కన్వీనర్లు హాజరయ్యారు. మండల కన్వీనర్ త్రిలోక్ సభఅధ్యక్షులుగా జరిగిన సభలో మాజీ మంత్రి ఉషశ్రీ మాట్లాడుతూ మోసం,ద్రోహం సిఎం చంద్రబాబు నాయుడుకు వెన్నతో పెట్టిన విద్యనన్నారు. మొదట తన సొంత మామ ఎన్టీఆర్ కు వెన్నుపోటు పొడచి సిఎం అయ్యారని, రెండవసారి ఎన్నో హామీలతో గద్దె నెక్కారాని, మూడవసారి ముచ్చటగా వందలాది హామీలు గుప్పించి రాష్ట్ర ప్రజలను మరొక్క సారి వంచించారాని,ప్రస్తుతం కూటమిగా

మిగతా 2లో

## కృషి, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చు



అభ్యర్థులకు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో సవితమ్మ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ లక్ష్యాన్ని నిర్దేశించుకొని, నిరంతరంగా శ్రమించి విజయాన్ని సాధించడం గొప్ప అభినందనీయమని మీ తల్లిదండ్రులకు కలలు నెరవేర్చడం చాలా సంతోషంగా ఉందన్నారు. అదేవిధంగా భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు ఉద్యోగాలు పొందిన కానిస్టేబుళ్లు , తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఉద్యమకారులకు సన్మానం




**అనంతపురం ఆగస్టు 3 మనంన్యూస్ :** అనంతపురం నగరంలో ఆదివారం లలిత కళాపరిషత్ నందు బహుజన ప్రజాప్రతినిధులకు ఆత్మీయ సన్మాన కార్యక్రమం జరిగింది. ఈ సమావేశంలో కుల జనగణన సమగ్రంగా, త్వరితగతిన పూర్తి చేయాలని, చట్టసభల్లో బీసీలకు 44 శాతం రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేస్తూ తీర్మానం చేశారు. అనంతరం రిజర్వేషన్ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో చంద్రా చర్ల హరి సేవలను గుర్తించి ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉద్యమ నేత పోతుల సురేష్, పోతుల నాగరాజు,బిసివై పార్టీ అధినేత బోడె రామచంద్ర యాదవ్, బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

## వైయస్సార్ విగ్రహానికి రంగులు వేయించిన మండల కన్వీనర్

**నల్లచెరువు ఆగస్ట్ 03 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని బస్టాండ్ కూడలీలోని దివంగత మాజీ ముఖ్య మంత్రి శ్రీ డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి కాంశ్య విగ్రహానికి నల్లచెరువు మండల వైకాపా కన్వీనర్ మండెం రవికుమార్ రెడ్డి ఆదివారం రంగులు వేయించారు.ఈ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం ఏర్పాటు చేసినప్పుడు రంగులు వేశారని అప్పటినుంచి ఇప్పటివరకు ఏ కార్యక్రమానికి రంగులు వేయకపోవడంతో దగ్గరుండి తాము రంగులు వేయించి శుభ్రం చేయించామన్నారు.కార్యక్రమంలో మాజీ సర్పంచులు నరసింహా రెడ్డి, రమణారెడ్డి,అక్బర్, పూలకుంట సర్పంచ్ యుసఫ్,సీనియర్ నాయకులు పోరెడ్డి వెంకటరెడ్డి, ఎంపిటిసి భాస్కర్ రెడ్డి,మాజీ ఆలయకమిటి చైర్మన్ ఆనంద రెడ్డి,మాజీ సింగల్ విండో డైరెక్టర్ గోవింద రెడ్డి, చెరువు వాండ్లపల్లి మహేశ్వర రెడ్డి,వైసీపీ నాయకులు సలీమ్ పలువురు పాల్గొన్నారు.



# దంపెట్లకు 'శ్రీవెన్' విషం



పరిశ్రమ యాజ మాన్యం తిరిగి కార్యకర్తలను ప్రారంభించింది అని ఆరోపణలు ఉన్నాయి. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి దంపెట్ల గ్రామ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని ఫ్యాక్టరీని తిరిగి బందు చేయాలని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం డిమాండ్ చేశారు. అధికారం అండతో ఫ్యాక్టరీ యాజమాన్యం పేదలను ఇబ్బందులకు గురి చేసే విధంగా ఫ్యాక్టరీలో దుర్వాసన వస్తున్న కూడా అదేవిధంగా కొనసాగించడం సమంజసం కాదని గద్దల నాగభూషణం హితవు పలికారు. ఇదిలా ఉండగా ఫ్యాక్టరీలో అవసరమైన మెడికల్ వేస్ట్ ను మాత్రమే దహనం చేసి, బూడిదను నెల్లూరులోని రామ్‌కి కంపెనీకి తరలిస్తున్నట్లు వదంతులు ఉన్నాయి. ఈ రెండు జిల్లాల ఆసుపత్రుల నుంచి వస్తున్న మానవ అవయవాలు, ఆపరేషన్ చేసి శరీరం నుంచి తొలగించిన వ్యర్థపదార్థాలను ఫ్యాక్టరీ బయట జెసిబి లతో గుంతలు తీసి పూడ్చుతున్నారు అనే ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ విధంగా ఫ్యాక్టరీయాజమాన్యంమంత్రిసత్యకుమార్అండదండలతో కాలుష్యానికి కారణం అవ్వడమే కాకుండా, ఫ్యాక్టరీకి సమీపంలో ఉన్న ఎస్సీ కాలనీ వాసులు దుర్వాసనతోఇబ్బందులుపడేందుకుకారణం అవుతున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

**ఎస్సీ కాలనీ వాసులకు కాలుష్యం నుంచి విముక్తి కలగాలి : బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం**



ఎస్సీ కాలనీపైనే ఎక్కువ ఫ్యాక్టరీ నుంచి వచ్చే దుర్వాసన ప్రభావం ఉందని బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి గద్దల నాగభూషణం అన్నారు. నిరుపేదలు నివసిస్తున్న కాలనీపై ఫ్యాక్టరీ నుంచి వచ్చే దుర్వాసన ప్రభావం ఉన్నప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ నిష్పక్షపాతంగా వ్యవహరించి ఫ్యాక్టరీ పై చర్యలు తీసుకోవాలని గద్దల నాగభూషణం డిమాండ్ చేశారు. మంత్రి సత్య కుమార్ ఓట్లు వేసి గెలిపించిన నియోజకవర్గ ప్రజలను విస్మరించి, అధికార పార్టీ నాయకుల ఫ్యాక్టరీకి అనుకూలంగా వ్యవహరించడం మంచిది కాదని హితవు పలికారు. దంపెట్ల గ్రామ ఎస్సీ కాలనీవాసులకు కాలుష్యం నుంచి విముక్తి కలిగే వరకు వరుస పోరాటాలు చేస్తామని గద్దల నాగభూషణం తెలిపారు. విషయాన్ని జిల్లా అధికారులు, ప్రభుత్వం దృష్టికి తెస్తామన్నారు.

## హలుకురులో బాబు షూరిటీ మోసం గ్యారంటీకి విశేష స్పందన






ఏర్పడి బాబు షూరిటీ మోసం గ్యారంటీ,సూపర్ సిక్స్ పథకాలు ఎన్నో సాధ్యం కాని హామీలతో సిఎంగా చంద్రబాబు అధికారంలోకి వచ్చి 13 నెలలు దాటుతున్నప్పటి కూడా ఏ ఒక్క హామీని కూడా పూర్తి స్థాయిలో అమలు చేయక పోవడంతో బాబు జీవితమంతా మోసం,ద్రోహమే నని ఆమె తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు.రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి,వైఎస్ఆర్సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన బాబు షూరిటీ,మోసం గ్యారంటీ కార్యక్రమానికి అన్నివర్గాల ప్రజలు బ్రహ్మ రథం పడుతున్నది చూసి ఓర్వలేని చంద్రబాబుకు నిద్ర పట్టడంలేదన్నారు.రాష్ట్రంలో ప్రభుత్వ పాలన గాలికి వదిలేసి,రెడ్ బుక్ రాజ్యాంగం అమలు చేస్తూ వైసీపీ ప్రజాప్రతినిధులు,ముఖ్య నాయకులపై అక్రమ కేసులు భానాయిస్తూ జైల్లో పెట్టిస్తున్నారని ఆమె తీవ్ర స్థాయిలో విరుచుకు పడ్డారు.ఏదిఏమైనను అన్ని విధాలుగా చంద్రబాబు మాటలతో మోసపోయిన ప్రజలు భవిష్యత్ లో ఆయనకు సరైన రీతిలో బుద్ధి చెప్పేందుకు సన్నద్ధం కావాల్సిందిగా మాజీ మంత్రి పిలుపునిచ్చారు.రాష్ట్ర ఆర్గనైజర్ వజ్రభాస్కర్ రెడ్డి మాట్లాడుతూ చంద్రబాబు జీవితమంతా మోసాలమయమని ప్రజలకు స్పష్టంగా వివరించారు.వైసీపీకి మంచి భవిష్యత్ ఉందని ,రెండవసారి రాష్ట్ర ముఖ్యమంత్రిగా వై ఎస్ జగన్మోహన్ రెడ్డి కావడం తథ్యమన్నారు. అదికూడా మడకశిర నియోజకవర్గం నుంచే శ్రీకారం చుట్టాలని అయన వివరించారు.బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ జగనన్న ఆదేశాల మేరకు చేపడుతున్న బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి ప్రజల్లో మంచి స్పందన లభిస్తుందన్నారు.జగనన్న ప్రత్యేక చొరవతో ప్రస్తుతం కొత్తగా ఏర్పాటు చేస్తున్న అన్ని విభాగల కమిటీలో అధిక సంఖ్యలో సభ్యులు ఏర్పాటు కావడం ద్వారా వైసీపీలో నాయకుడితో అవసరం లేకుండా క్షేత్ర స్థాయిలోనే ఎమ్మెల్యే అభ్యర్థిని ఎంపిక చేసే అర్హత



కల్పించిన జగనన్నకు కాంతరాజు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.అనంతరం బాబు షూరిటీ మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ ప్లేక్సిని వారు ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న,వైస్ ఎంపీపీలు లలితమ్మ రంజిత్, క్రిష్ణమూర్తి,స్థానిక సర్పంచ్ హనుమక్క,అగళి మండలం ఇనగలూరు సర్పంచ్ నటరాజు,తమ్మడేపల్లి సర్పంచ్ సదానందగౌడ,నగమణి హితేంద్ర,తదితరులు,నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు శివకుమార్,ఎస్సీ సెల్ అధ్యక్షుడు శివన్న, నాయకులు హను మంతనపల్లి రామకృష్ణ రెడ్డి,జెకె నరసింహమూర్తి,రామమూర్తి, నాగన్న, నవీన్,జోగింద్ర, రంగనాథ్ తదితరులునియోజకవర్గంలోని5మండలాలకుచెందిన మండలకన్వీనర్లు,జెసిఎస్‌కన్వీనర్లు పార్టీ అన్ని అనుబంధ విభాగల అధ్యక్షులు,వేలాదిమంది కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# మండలంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న ఆర్‌ఎంపీలు

మాత్రం ఆర్ఎంపీగా పెద్దమ చికిత్స కేంద్రంగా ఏర్పాటు చేసుకుని నాలుగు గోడల మధ్య మాత్రం ఆపరేషన్ మినహా అన్ని రోగాలకు చికిత్స చేస్తూ దొరికిన కాడికి దోచుకుని ధనార్జన ధ్యేయంగా జీవనం కొనసాగిస్తూ పేదల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారు. చిన్న గాయం, లేదా దగ్గు జలుబు అని వెళితే ఇంజక్షన్ వేసి ఒకటి లేదా రెండు పూటలకు మాత్రలు ఇచ్చి 300 నుండి 500 దాకా అక్రమంగా వసూలు చేస్తూ పేదల రక్తం పీల్చేస్తున్న ఆర్.ఎం.పి అనే ముసుగులో ఉన్న కొంతమంది రాక్షసులు. ఇందుకు నియంత్రించాల్సిన సంబంధిత ఆరోగ్య వైద్య శాఖ అధికారులు పర్యవేక్షణ లేకపోవడం, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలకు రోగాలపట్ల అవగాహన లేమి కారణంగా ప్రాణాలు సైతం కోల్పోతున్నారు. కావున ఇప్పటికైనా ఉన్నత స్థాయి అధికారులు ఉదయం, సాయంత్రం వేళల్లో ఆకస్మికంగా తనిఖీలు నిర్వహిస్తే ఆర్ఎంపీలు ఇస్తున్న వైద్యం ఏమిటో అర్థం అవుతుంది అని మండల ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇలాంటి ఆర్ఎంపీలపై నిఘా ఉంచి నియంత్రించాల్సిన ఆరోగ్య వైద్య శాఖ అధికారులు వారిచ్చిన కాసుల వలలో పడ్డారని ప్రజలు వాపోతున్నారు. ఇలానే వదిలేస్తే అమాయక ప్రజలు ముఖ్యంగా పేద బడుగు బలహీన వర్గాలకి చెందినవారే ఇలాంటి ఆర్ఎంపీలను ఆశ్రయిస్తారు కావున ఇప్పటికైనా పేదల ప్రాణాలతో చెలగాట మాడుతున్న ఆర్ఎంపి లపై ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించి శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుచున్నారు.

# 108 వైష్ణవ దివ్య క్షేత్రాలు

– వాటి వివరాలతో మనం పాఠకులకు ఈ ప్రత్యేక శీర్షిక



**మడకశిర,ఆగస్టు 03,మనంన్యూస్:** 108 వైష్ణవ దివ్య క్షేత్రాలు,వాటి వివరాలతో మనం పాఠకుల కోసం ఈ ప్రత్యేక శీర్షిక.వైష్ణవులకు అత్యంత పవిత్రమైన క్షేత్రాలు 108 ఉన్నాయి. పన్నిద్దరు (12) ఆళ్వారులు తమ రచనలయిన పాశురములలో ఈ 108 విష్ణు రూపాలను కొలిచారు. ఇందులో 105 భారతదేశంలో, 1 నేపాల్ లో, మరియు మిగితా 2 దివ్య తిరుపతులు భూమిలి వెలుపల ఉన్నాయి. 1శ్రీరంగం 2. ఉరైయూర్ 3. తంజమా మణిక్కోయిల్ 4. తిరువన్బిల్ 5. కరంబనూర్ 6. తిరువెళ్లరై 7. పుళ్ళం పూదంగుడి 8. తిరుప్పేర్ నగర్ 9. ఆదనూర్ 10. తిరువళందూర్ 11. శిరుపులియూర్ 12. తిరుచ్చేరై 13. తలైచ్చంగణాన్మదియం 14. తిరుక్కుడంద్దై 15.



తిరుక్కండియూర్ 16. తిరువిణ్ణగర్ 17 తిరువాలి తిరునగరి 18. తిరుకన్నాపురం 19. తిరునాగై 20. తిరునరైయూర్ 21. తిరునందిపురం 22. తిరువిందళూరు 23. తిరుచిత్రకూటం 24. శ్రీరామవిణ్ణగర్ 25. కూడలూర్ 26. తిరుక్కణ్ణంగుడి 27 తిరుక్కణ్ణ మంగై 28. కపిస్థలం 29. తిరువెళ్లియంగుడి 30. తిరుమణి మాడక్కోయిల్ 31. వైకుంఠ విణ్ణగరం 32. తిరుఅరిమేయ విణ్ణంగరం 33. తిరుత్తేవనార్ తొగై 34. తిరువణ్ పురుషోత్తమం 35. తిరుశెంపొన్ శెయ్ కోయిల్ 36. తితుత్తైత్తియంబలం 37. తిరుమణిక్కూడం 38. తిరుక్కావళంపాడి 39. తిరువెళ్లక్కుళం 40. తిరుపార్తాన్ పళ్ళి41.తిరుమాలిరుం శోలైమలై 42. తిరుక్కోటియూర్ 43. తిరుమెయ్యం 44. తిరుప్పల్లాణి 45. తిరుత్తంగాల్ 46. తిరుమోగూర్ 47. తెన్ మధురై 48. శ్రీ విల్లిపుత్తూరు 49. తిరుక్కురుగూర్ 50. తిరుతులై విల్లి మంగళం 51. శిరీవర మంగై 52. తిరుప్పుళింగుడి 53. తెన్ తిరుప్పేర్ 54. శ్రీ వైకుంఠం 55. తిరువరగుణ మంగై 56. తిరుక్కళంద్దై 57. తిరుక్కురుం గుడి 58. తిరుక్కోళూరు 59. తిరువనంతపురం 60. తిరువణ్ పరిశరాం61.తిరుకాట్కరై 62. తిరుమూరిక్కళం 63. తిరుప్పులియూర్ 64. తిరుచిత్తార్ 65. తిరునావాయ్ 66. తిరువల్లవాళ్ 67. తిరువణ్ వండూరు 68. తిరువాట్టర్ 69. తిరువిత్తు వక్కోడు 70. తిరుక్కడిత్తానం 71. తిరువారన్ విళై 72. తిరువహింద్ర పురం 73. తిరుక్కోవలూర్ 74. పెరుమాళ్ కోయిల్ 75. శ్రీ అష్టభుజం 76. తిరుత్తణ్ కా 77. తిరువేళుక్కై 78. తిరుప్పాడగం 79. తిరునీరగం 80. తిరునిలాత్తింగళ్ తుండం81.తిరువూరగం 82. తిరువెక్కా 83. తిరుక్కారగం 84. తిరుకార్వానం 85. తిరుక్కల్వనూర్ 86. తిరుపవళ వణ్ణం 87. పరమేశ్వరవిణ్ణగరం 88. తిరుప్పుళ్ కుళి 89. తిరునిర్రవూర్ 90. తిరువెవ్వుళూరు 91. తిరునీర్మలై 92. తిరువిడ వెండై 93. తిరుక్కడల్ మల్లై 94. తిరువల్లిక్కేణి 95. తిరుఘటిగై 96. తిరుమల 97. అహోబిలం 98. అయోధ్య 99. నైమిశారణ్యం 100. సాలగ్రామం 101. బదరికాశ్రమం 102. కండమెన్రుం కడినగర్ 103. తిరుప్పిరిది 104. ద్వారక 105. బృందావనం 106. గోకులం 107 క్షీరాబ్ధి 108 పరమపదం దివ్యదేశాలు శ్రీరంగం ఉరైయూర్ తంజమా మణిక్కోయిల్ (తంజావూర్–తిరువయ్యార్ 3 కి.మీ.)అన్బిల్ (బాణాపురం) (లాల్గుడి నుండి 8 కి.మీ.) కరంబనూర్ (ఉత్తమర్ కోయిల్) తిరువెళ్ళరై (శ్వేతగిరి) తిరుప్పుళ్ళం పూతంగుడి (కుంభఘోణము 10 కి.మీ.)తిరుప్పేర్ నగర్ (అప్పక్కుడుత్తాన్) (లాల్గుడి 10 కి.మీ.) (కోవిలడి)తిరువాదనూర్ (స్వామిమలై 3 కి.మీ.)తిరువళందూర్ (మాయవరం 12 కి.మీ.) (తేరళందూర్)శిరుపులియూర్ తిరుచ్చేరై (కుంభకోణం 12 కి.మీ.) (సార క్షేత్రము) తలైచ్చంగనాణ్మదియమ్ (తలైచ్చగాంద్రు)తిరుక్కుడంద్దై (కుంభకోణము)తిరుక్కండియూర్ తిరువిణ్ణగర్ (కుంభకోణం 5 కి.మీ.) (ఉప్పిలి యప్పన్ కోయిల్) తిరువాలి తిరునగరి (శీర్గాళి 18 కి.మీ.)తిరుక్కణ్ణపురం (నన్నిలమ్ నుండి 7 కి.మీ.) తిరునాగై (నాగపట్నం)తిరునరైయూర్ (కుంభకోణం 10 కి.మీ.)నందిపుర విణ్ణగరమ్ (కుంభకోణం 10 కి.మీ.) (నాథన్ కోయిల్)తిరువిందళూరు (మాయావరం) (తిరువళందూర్)తిరుచ్చిత్తరకూడమ్ (చిదంబరం)కాంచీరామ విణ్ణగరమ్ (శీయాళి) (శీర్గాళి)కూడలూర్ (తిరువయ్యారు 10 కి.మీ.) (ఆడుదురై పెరుమాళ్ కోయిల్)తిరుక్కణ్ణంగుడి (కృష్ణారణ్యక్షేత్రం)తిరుక్కణ్ణమంగై (తిరువారూరు 8 కి.మీ.) (కృష్ణమంగళ క్షేత్రం) కపి స్థలమ్ తిరువెళ్ళియంగుడి మణిమాడక్కోయిల్ (తిరునాంగూర్) (శీర్గాళి–వైదీశ్వరన్ కోయిల్ 10 కి.మీ.) వైకుంఠ విణ్ణగరమ్అరిమేయ విణ్ణగరమ్తిరుత్తేవనార్ తొగై (కీళచాలై)వణ్ పురుడోత్తమ్శెంపొన్ శెయ్ కోయిల్ తిరుత్తైట్రియమ్బలమ్ తిరుమణిక్కూడమ్ (తిరునాంగూర్ తిరుపతి) తిరుక్కావళంబాడి (తిరునాంగూర్ తిరుపతి) తిరువెళ్ళక్కుళమ్ (అణ్ణన్ కోయిల్) తిరుపార్త్తన్పళ్ళి తిరుమాలిరుం శోలై మలై (మధుర 20 కి.మీ.) (అంగర్ కోయిల్)తిరుక్కోట్టియూర్ (గోష్ఠీపురము)తిరుమెయ్యమ్ (పుదుక్కోట్టై 20 కి.మీ.)తిరుప్పుల్లాణి (రామనాథపురం 10 కి.మీ.) (దర్భ శయనం)తిరుత్తణ్ కాల్ (తిరుత్తంగాలూర్) (శివకాశి 3 కి.మీ.)తిరుమోగూర్ (మర 10 కి.మీ.) (మోహనపురము)తెన్ మధురై (మధుర) (తిరుక్కూడల్)శ్రీవిల్లి పుత్తూరు తిరుక్కురుగూర్ (ఆళ్వార్ తిరునగరి)తిరుత్తొల విల్లి మంగలమ్ (ఇరిట్టై తిరుప్పతి)రీవరమంగై (నాంగునేరి) (వానమామలై)తిరుప్పుళింగుడి తెన్ తిరుప్పేర్ (తిరుప్పేరై) శ్రీ వైకుంఠముతిరువరగుణమంగై (నత్తం)తిరుక్కుళంద్దై (తెన్ కుళన్దై) (పెరుంకొళమ్) తిరుక్కురుంగుడి తిరుక్కోళూరు తిరువనంతపురమ్ తిరువణ్ పరిశారమ్తిరుక్కాట్కరై తిరుమూళక్కళమ్ తిరుప్పులియూర్ (కుట్టనాడు) తిరుచ్చెంకున్నూర్ (శంగణూర్) తిరునావాయ్ తిరువల్లవాళ్ (తిరువల్లాయ్) (శ్రీవల్లభక్షేత్రం) తిరువణ్ వండూరుతిరువాట్టార్ తిరువిత్తువక్కోడు (తిరువిచ్చిక్కోడు) తిరుక్కడిత్తానమ్ తిరువాఅన్ విళై (ఆరుముళై) తిరువయిందిర పురమ్తిరుక్కోవలూరు (గోపాలనగరమ్)పెరుమాళ్ కోయిల్ (కాంచీపురము)అష్ట భుజమ్ (కాంచీ)తిరుత్తణ్గా (కాంచీ)తిరువేళుక్కై (కాంచీ) తిరుప్పాడగమ్ (కాంచీ)తిరునీరగమ్ (కాంచీ)నిలాత్తింగళ్ తుండత్తాన్ (కాంచీ)ఊఅగమ్ (కాంచీ)తిరువెంకా (కాంచీ)తిరుక్కారగమ్ (కాంచీ)కార్వానమ్ (కాంచీ)



తిరుక్కళ్వనూర్ (కాంచీ)పవళవణ్ణమ్ (కాంచీ)పరమేశ్వర విణ్ణగరమ్ (కాంచీ)తిరుప్పుళ్ కుం (కాంచీ)తిరునిన్ఱవూర్ తిరువెవ్వుళ్ళూరు (తిరువళ్ళూరు) తిరునీర్మలై (ఘండారణ్యక్షేత్రము) తిరువిడవెన్దై తిరుక్కడల్మలై (మహాబలిపురం)తిరువల్లిక్కేణి (చెన్నై)తిరుక్కడిగై (చోళసింహపురము)తిరువేంగడమ్ (తిరుమలై – తిరుపతి)శింగవేళ్ కున్ఱమ్ (అహోబిలం) తిరువయోధ్యై నైమిశారణ్యంశాళక్కిణామం (సాలగ్రామమ్)బదరికాశ్రమం (బదరీనాథ్)కండమెన్ణుం కడినగర్ (దేవప్రయాగ)తిరుప్పిరిది (నందప్రయాగ) (జోషిమఠ్)వడమధురై (ఉత్తరమధుర)శ్రీ ద్వారకతిరువాయిప్పాడి (గోకులము) తిరుప్పార్ కడల్ (క్షీర సముద్రము) పరమపదమ్ (తిరునాడు)

**సమాచార సేకరణ :**
**కె.సిద్దేశ్ కుమార్ సీనియర్ జర్నలిస్టు.**



## ఘనంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి జన్మదిన వేడుకలు

**గార్లదిన్నె ఆగస్టు 3 మనంన్యూస్ :** ఆదివారం మండల కేంద్రంలో ఘనంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి జన్మదిన వేడుకలు టిడిపి నాయకులు కేక్ కట్ చేసి ఘనంగా పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మర్తాడు మాజీ ఉపసర్పంచ్ చల్లా నాగరాజ్ బూదేడు ఎంపీటీసీ విశ్వనాథ్ గుత్తా హరి రాయుడు తదితరులు పాల్గొన్నారు



## సైబర్ నేరగాల పట్ల అప్రమత్తంగా ఉండండి

### గ్రామ సభలో ప్రజలకు అవగాహన కల్పించిన పోలీసులు



**డి. హీరెహాల్ ఆగస్టు 3 మనం న్యూస్ :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మండల పరిధిలోని చెర్లోపల్లి గ్రామంలో పోలీసుల గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా రాయదుర్గం.రూరల్ సీఐ వెంకట రమణ, స్థానిక ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఆ గ్రామాన్ని సందర్శించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామస్తులు ఒకరికొకరు ఆప్యాయంగా పలకరిస్తూ కలిసిమెలిసి మెలగాలని సూచించారు. ముఖ్యంగా ప్రస్తుతం యువత ఆన్లైన్ గేమ్ ముసుగులో పడి డబ్బులు పోగొట్టుకుంటున్నారు. కావున తల్లిదండ్రులు వారి పిల్లలు ఎదుగుదల క్రమశిక్షణతో పెంచాలి, ఎప్పుడు వారిపై నిఘా ఉంచాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుతం శ్రావణమాసం ఎక్కువ శాతం పెళ్లిళ్లు జరుగుతాయి కావున గ్రామీణ ప్రాంతాలలో బాల్య వివాహాలు జరిగే అవకాశాలు ఉన్నాయి.కావున బాల్య వివాహాలను అరికట్టాల్సిన బాధ్యత మన అందరిదీ కాబట్టి పోలీసులకు సహకరించి సమాచారం అందించాలని కోరారు. సమాచారంఇచ్చినవారిపేరుగోప్యంగా ఉంచుపడతాయని తెలిపారు. గ్రామసభ కార్యక్రమంలో భాగంగాసైబర్,ఫోక్సో చట్టాలు, బాల్య వివాహాలు, రోడ్డు భద్రత నియమాలు రాయదుర్గం రూరల్ సీఐ వెంకటరమణ పలు అంశాలపై అవగాహన కల్పిం చారు. ఆ గ్రామంలో రి సర్వే కారణంగా రైతుల మధ్య ఉన్న సమస్యల కారణంగా పొలం వద్దకు వెళ్లి ఇరువురికి సామరస్యంగా పరిష్కరించినట్టు స్థానిక ఎస్సై గురు ప్రసాద్ రెడ్డి ఓ ప్రకటన ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# స్పందన హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరము

డాక్టర్ బషీర్ ,సోనియాలకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు



**చెన్నేకొత్తపల్లి ఆగస్టు 3 మనంన్యూస్ :** ధర్మవరం స్పందన హాస్పిటల్ వైద్య బృందం ఆధ్వర్యంలో చెన్నేకొత్తపల్లి మండల కేంద్రము సి ఎస్ ఆర్ ఫంక్షన్ హాల్ నందు ఆదివారం రెండు ఉచిత వైద్య శిబిరాలను నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా ఊపిరితిత్తులు మరియు చాతి జబ్బుల వైద్య శిబిరము డాక్టర్ పూర్ణచంద్ర ( పల్మలాలజిస్ట్ ), డాక్టర్ అహమ్మద్ గౌస్ చిన్నపిల్లల వైద్య నిపుణులు, డాక్టర్ రితిక్ రవీంద్ర ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలను అందించడం జరిగింది. ఈ రెండు వైద్య శిబిరాలలో 234 మంది వైద్య సేవలను వినియోగించుకున్నారు. వైద్య సేవలు పొందిన వారికి ఉచితముగా పరీక్షలు నిర్వహించి మందులను ఇవ్వడం జరిగింది. అలాగే ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పథకం ద్వారా అర్హులైన చిన్నపిల్లలకు ఉచితంగా అడ్మిషన్ చేసుకొని వైద్య సేవలు అందించడం జరిగింది. ఈ ఉచిత క్యాంపు నిర్వహించిన ధర్మవరం స్పందన ఆసుపత్రి డాక్టర్లకు, నర్సులకు, సిబ్బందికి గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు.





# విద్యార్థుల ప్రాణాలతో చెలగాటం

■ హాస్టల్లలో తరచూ ఫుడ్ పాయిజన్ ఘటనలు ■ చలనం లేని జిల్లా అధికార యంత్రాంగం ■ నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్న కళాశాలల యాజమాన్యం,సిబ్బంది

■ కాంట్రాక్టర్ల నుంచి ముడుపులు తీసుకుంటున్న వార్డెన్లు, ఇన్చార్జులు, ప్రిన్సిపాల్లు ■ నాసిరకం చికెన్, సరుకులు సరఫరా చేస్తున్న వ్యాపారులు కాంట్రాక్టర్లు




**అనంతపురం ఆగస్టు 3 మనం న్యూస్ :** విశాహారం తిని విద్యార్థులు అస్వస్థతకు గురవు తున్న జిల్లా అధికారుల్లో చలనం లేదు. రెండు రోజుల క్రితం సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో అస్వస్థతకు గురై ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స పొందడం విధితమే. గతంలో కూడా సింగనమల, మరికొన్ని ప్రైవేటు, ప్రభుత్వ హాస్టల్లో ఫుడ్ పాయిజన్ జరిగి విద్యార్థులు అస్వస్థతకు గురైన సందర్భాలు అనేకం ఉన్నాయి. ప్రభుత్వ ఎస్సీ,ఎస్సీ,బీసీ హాస్టల్లో నాసిరకం సరుకులతో మెనూ సక్రమంగా అమలు కావడం లేదని విద్యార్థులు వాపోతున్నారు. నాణ్యతలేని కుళ్ళిన కూరగాయలు, ఇతర సరుకులను వంట లకుఉపయోగించడంతోనే విద్యార్థులు అనారోగ్యం పాడిన పడుతున్నారు. కొన్ని ప్రైవేటు కళాశాలలు పాఠశాలల ఇన్చార్జిలు, వార్డెన్లు చికెన్ మరియు ఇతర సరుకులు సరఫరా చేసే వ్యక్తుల నుంచి పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకొని నాసిరకం, నాణ్యతలేని సరుకులను తీసుకుంటు న్నారు అనే ఆరోపణలు ఉన్నాయి. నగరంలోని అన్ని ప్రముఖ చికెన్ సెంటర్లలో శుభ్రత లోపించినప్పటికీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని విమర్శలు కూడా ఉన్నాయి. నాణ్యతలేని చికెన్ కారణంగా కూడా ఫుడ్ పాయిజన్ జరిగే అవకాశాలు ఉన్నాయని వైద్యులు అభిప్రాయపడు తున్నారు. నిత్యం టన్నుల చికెన్ విక్రయించే చికెన్ సెంటర్‌ల నిర్వాహకులు వ్యాపారాన్ని పెంచు కోవడం కోసం హాస్టల్ల సిబ్బందికి డబ్బులు ఇచ్చి ఆర్డర్లు తెచ్చుకున్నట్లు తెలిసింది. డబ్బులు ఇచ్చి ఆర్డర్ తెచ్చుకున్న చికెన్ సెంటర్లో నిర్వాహ కులు నాణ్యతలేని చికెన్ సరఫరా చేసినా కూడా హాస్టల్ల నిర్వాహకులు ఏమి అనలేని పరిస్థితులు నెల కొన్నట్లు సమాచారం. చికెన్ సెంటర్‌లో పరిశు భ్రత పాటించకపోయినప్పటికీ శానిటరీ, హెల్త్, పంచాయతీ అధికారులు అటువైపు కన్నెత్తి చూడడం లేదని ఆరోపణలు ఉన్నాయి. కొంత మంది చికెన్ సెంటర్ల నిర్వాహకులు అధికారుల అందరికీ ఉచితంగా చికెన్ ఇస్తున్నాము, మాకేం భయం అనే ధోరణిలో ఉన్నట్లు తెలిసింది. అధికారుల ఈ చిన్న కక్కుర్తితో విద్యార్థుల ప్రాణా లతో చికెన్ సెంటర్‌ల నిర్వాహకులు చెలగాట వాడుతున్నారు. అధికారులు అందరికీ ఉచితంగా చికెన్ ఇస్తున్నాము, మాకేం భయం అనే ధోరణిలో కొంతమంది చికెన్ సెంటర్ల నిర్వాహకులు ఉన్నట్లు తెలిసింది. ఈ ధీమాతోనే నాణ్యతలేని చనిపోయిన కోళ్ల చికెన్ కాలేజీలు, పాఠశాలల హాస్టళ్లకు సరఫరా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. అధికారుల ఈ చిన్న కక్కుర్తితో విద్యార్థుల ప్రాణాలతో చికెన్ సెంటర్‌ల నిర్వా హకులు చెలగాటం ఆడుతున్నారు. తమ ఎదురుగానే పోలీస్ వ్యవస్థలోని కీలక అధికారులు అంతా ఉన్నారని, తనకేం భయం అనే ధోరణితో చికెన్ సెంటర్ నిర్వాహకుడు అన్ని బ్రాంచుల్లోనూ పరిశుభ్రతను, నాణ్యతను గాలికి వదిలేసినట్లు తెలిసింది. అధికారులు చర్యలు తీసుకోకపోతే విద్యార్థుల ప్రాణాలకే ముప్పు పొంచి ఉందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేశారు.



# వ్యక్తి ఆత్మహత్య

**ఆమడగూరు ఆగస్టు 03 మనంన్యూస్ :** మండల పరిధిలోని మహమ్మదాబాద్‌లోని పాత సచివాలయం సమీపంలోనీ శనివారం రాత్రి ధర్మవరం చెందిన గునిశెట్టి రాజేష్ (36) చెట్టుకు ఉరేసుకుని ఆత్మ హత్యకు పాల్పడ్డారు. పోలీసులు , గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు మృతుడు రాజేష్ ధర్మవరం లోని నాగులూరు సొంత గ్రామం అయితే మండలంలోని బావి చెరువుపల్లిలో వివాహం చేసుకున్నారు. ఏడు సంవత్సరాలుగా భార్య భర్తలు విడివిడిగా ఉండడంతో ఆత్మహత్యకు పాల్పడినట్లు సమాచారం .మృతికి గల కారణాలను పోలీసులు విచారణలో తెలియాల్సింది. ఈ విషయం తెలుసుకున్న స్థానిక ట్రైన్ ఎస్సై ప్రదీప్ రాజు, సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకుని మృతుకి గల కారణాలను స్థానికులు అడిగి తెలుసుకున్నారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు రాజేష్ సోదరుడు బాలచంద్ర ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





# శ్రీ ఆంజనేయస్వామి శ్రీ బనశంకరి దేవిలను దర్శించుకున్న ఉషశ్రీ చరణ్ వైసీపీ శ్రేణులు



**అమరాపురం,ఆగస్టు 03,మనంన్యూస్:** అమరాపురం మండలం,పంచాయతీ కేంద్రమైన హలుకురు గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి,శ్రీ బనశంకరి దేవిలను ఆదివారం రాష్ట్ర మాజీ మంత్రి,వైసీపీ జిల్లా కన్వీనర్ ఉషశ్రీ చరణ్,వైసీపీ రాష్ట్ర ఆర్గనైజర్ వజ్ర భాస్కర్ రెడ్డి,రాష్ట్ర మహిళా కార్యదర్శి మధుమతి రెడ్డి,తదితర రాష్ట్ర నాయకులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా వారు రెండు దేవాలయాలలో ప్రత్యేక పూజలు జరిపించారు.మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం స్వీకరించారు.ఈ సంద ర్భంగా వైసీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షుడు హలుకురు కాంత రాజు వారికి శాలువా కప్పి, పూలమాలలు వేసి ఘనంగా సన్మానిం చారు. అమరాపురం మండలం,హలుకురు గ్రామంలో ఆదివారం నిర్వహించిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొనేందుకు వచ్చిన సందర్భంగా వారు దేవాలయాల్లో ప్రత్యేక పూజలు జరిపించారు. ఈకార్యక్రమంలోరొళ్లజడ్పీటీసీ అన ంత రాజు,అమరాపురం, గుడిబండ మం డలాల కన్వీనర్లు త్రిలోక్ నాథ్, డిఎల్ యంజేర గౌడ,ఇనగ లూరుసర్పంచ్‌నటరాజు,వైసీపీనాయకులు రామ క్రిష్ణరెడ్డి,రంగనాథ్,రంజిత్,పాల్గొన్నారు.



# కూటమి ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్దాం

– ఇనగలూరు సర్పంచ్ నటరాజు

**అమరాపురం,ఆగస్టు 03,మనంన్యూస్:** కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వారు పాల్పడుతున్న ప్రజావ్యతిరేఖ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లి వివరిద్దామని అగళి మండలం,ఇన గలూరు గ్రామ సర్పంచ్ నటరాజు తెలిపారు.అమరాపురం మండలం,హలుకురు గ్రామంలో జరిగిన బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమానికి అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రస్తుతం వర్షాలు లేక తీవ్ర కరువు పరిస్థితులు నెలకున్న దృష్ట్యా ప్రభుత్వం ఇంతవరకు స్పందించక పోవడం దురదృష్ట కరమన్నారు.బాబు షూరిటీ భవిష్యత్ గ్యారంటీ అంటూ సూపర్ సిక్స్ పథకాలతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నికల హామీలను తుంగలో తొక్కేసి వైసీపీ శ్రేణులను వేదించడమే ధ్యేయంగా పాలన సాగిస్తున్నారని అయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.రాష్ట్ర మాజీ



ముఖ్యమంత్రి,వైఎస్ఆర్సీపీ వ్యవస్థాపక అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు కూటమి ప్రభుత్వం ప్రజలకు చేస్తున్న మోసాలను మన మందరం,ప్రతిఒక్కరు కలసికట్టుగా, సమన్వ యంతో జగనన్న సైనికులు గడప గడపకు వెళ్లి ప్రజలకుస్పష్టంగావివరిస్తూజగనన్నకుఅన్ని విధాలు గా అండగా నిలుద్దామని సర్పంచ్,వైసీపీ సీనియర్ నాయకుడు దొక్క లపల్లి నటరాజు కోరారు.

## స్నేహితుల దినోత్సవం నాడు ప్రాణస్నేహితులు...మృత్యువు ఒడిలో



**రాయదుర్గం ఆగస్టు 3 మనంన్యూస్ :** స్నేహితుల దినోత్సవం నాడు ప్రాణ స్నేహితులు మృత్యువు ఒడిలో చేరారు. పూర్తి వివరాల్లోకి వెళితే మండలంలోని టి. వీరాపురం గ్రామ సమీపాన గల దొణ గంగమ్మ ఆలయ సమీపాన నీటి కుంటలో పడి ఇద్దరు బాలికలు శవాలై తేలారు. అక్కడి వారు తెలిపిన మేరకు ఆదివారం ఉదయం ఇంటి నుంచి తోటకు వెళ్లిన వీరు సాయంత్రానికి నీటి కుంటలో శవాలై తేలారు. రాత్రి 7 గంటల సమయంలో వారి మృతదేహాలను గుర్తించి బయటకు తీశారు. మృతి చెందిన శ్వేత (11) మౌనిక (9) ఇద్దరు పక్క పక్క ఇంటిలో ఉంటూ ప్రాణస్నేహితులుగా స్నేహితుల దినోత్సవం నాడు ఒకేసారి మృతి ఒడిలో పడడంతో ఆ గ్రామం శోకసంద్రంలో మునిగి పోయింది. స్నేహితుల దినోత్సవం నాడే మృత్యువు ఒడిలో చేరారని కన్నబిడ్డలను పోగొట్టుకున్న కుటుంబాల వారి ఆర్తనాదాలతో, గ్రామ ప్రజలు, బంధువుల ఓదార్పులతో తల్లడిల్లింది.

## రాజ్యాంగం కల్పించిన హక్కులు ప్రతి పౌరుడు తెలుసుకోవాలి



**నంబుల పూలకుంట ఆగస్టు 3 మనంన్యూస్ :** రాజ్యాంగం కల్పించిన అతి గొప్ప వరం పౌర హక్కులు వాటి గురించి ప్రతి పౌరుడు తెలుసుకోవాలి అని తాహశీల్దార్ దేవేంద్ర నాయక్ తెలిపారు. ఓ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయం ధర్మం స్వేచ్ఛ అవకాశాలు అభ్యున్నత అనేది కేవలం కొంతమందికి కొన్ని వర్గాల వారికి వర్తించకుండా సమాజంలో ప్రతి ఒక్కరికి సమాన అవకాశాలు కల్పించి పౌర హక్కులు ఉన్నాయి. ప్రభుత్వం వారు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన వారు అడిగి తెలుసుకోవాలన్నారు ప్రతి సోమవారం ఎమ్మార్వో కార్యాలయం వద్ద గ్రీవెన్స్ జరుగుతుంది వారి యొక్క సమస్యలు ఏమైనా ఉంటే అర్జీ రూపంలో అడిగి తెలుసుకోవాలని ప్రతి అర్జీదారులు వారి సమస్యలకు పరిష్కారం తెలపడం జరుగుతుంది. అలాగే మండల కేంద్ర పరిధిలో ఉమ్మడి భూములు ఆక్రమానికి గురైతే మాకు తెలియజేయాలని అలాగే ప్రతి ఒక్కరు రెవెన్యూ సేవలు అందుబాటులో ఉంటాయని తెలపడం జరిగింది.

## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరానికి విశేష స్పందన

**పామిడి ఆగస్ట్ 03 మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని కొండాపురం గ్రామంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సంస్థ సహకారంతో ఆదివారం రక్తదాన శిభిరం నిర్వహించడం జరిగింది. లయన్స్ క్లబ్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ నల్లపాటి తిరుపతి నాయుడు, రెడ్ క్రాస్ వైద్యాధికారి డాక్టర్ నిఖిల్ మాట్లాడుతూ. అన్ని దానాలకంటె రక్తదానం గోప్పది రక్తదానం చేయడం వల్ల కలిగే లాభాలను ప్రజలకు తెలియు చేశాడు. ఆరోగ్య వంతమైన 23 మంది ప్రజలు రక్తదానం చేశారు. ఈ రక్తదాన శిభిరం నందు రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు ఆలంబన్ జనార్ధన్, జీవన్ కుమార్, మూర్తి, హరిక్రిష్ణ, స్టాప్ నర్స్ సరళ, పామిడి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు కె. రఘువీర్ ప్రదాన కార్యదర్శి, పట్రా శ్రీనివాసులు, కోశాధికారి, ఉప కార్యదర్శి ముండే షేక్షావలి, జిల్లా చైరపర్సన్ టి. మురళి, మెంబర్ షఫీ, చైర్పర్సన్ డా. మిద్దే శాంతిప్రియ, జిల్లా చైర్పర్సన్ పీ. సే. జయరాంమ్ రావ్, సర్వేస్ చైర్ పర్సన ఖమిత్కర్ మహేష్, క్లబ్ నిర్వాహకుడు జంపన్ గంగ శేఖర్, మార్కెటింగ్ చైర పర్శన్ తుర్పింఇంటి ప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.



# 20 ఇయర్స్ జైలు ప్లానింగ్ అంటే.. హత్యలు చేస్తావా



- అలాంటి ఆలోచనలు మానుకో ప్రకాష్ రెడ్డి.. జాగ్రత్తగా ఉండు
- చరిత్రను వక్రీకరించి రెచ్చగొడుతున్నావ్.. పరిటాల సునీత ఆగ్రహం
- నీలాగా మీ అధినేతకు, మీ ఛానల్‌కు విలువలు - విశ్వసనీయతలు లేవు
- మహిళల్ని కించపరిచిన వారికి పరామర్శలా..జగన్‌పై సునీత మండిపాటు

**అనంతపురం, ఆగస్టు 3 మనం న్యూస్ :** 20సంవత్సరాల పాటు జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నానంటూ ప్రకాష్ రెడ్డి బహిరంగంగా మాట్లాడుతున్నారంటే.. మళ్లీ హత్యలు చేసేందుకు సిద్ధమైనట్టు కనిపిస్తోందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి చేసిన వ్యాఖ్యల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. తన క్యాంప్ కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ 20ఏళ్లు జైలులో ఉండాలంటే హత్యలు చేసే వెళ్లాలి.. అలాంటి ఆలోచనలు ఏమైనా ఉంటే మానుకొని జాగ్రత్తగా ఉండు ప్రకాష్ రెడ్డి అంటూ హెచ్చరించారు. మేము నీలాగా ఆలోచిస్తే.. నువ్వు ఇంత స్వేచ్ఛగా మాట్లాడగలుగుతావా అని ప్రశ్నిం చారు. గతంలో జరిగిన చరిత్రను వక్రీకరిస్తూ... మీ పార్టీ నాయకులు, కార్యకర్తలను రెచ్చగొడుతు న్నావంటూ మండిపడ్డారు. పరిటాల రవి తన ప్రాంతానికి ఏం చేశారు.. ప్రజలకు ఎలాంటి పరిస్థితుల్లో అండగా నిలిచారన్నది ఎవర్నడిగినా చెబుతారన్నారు. నువ్వు చేసిన పాపాలు పండా యని.. జైలుకు వెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు. మా ప్రభుత్వంలో అంతా చట్ట ప్రకారం ఉంటుంది కాబట్టే.. నీ జైలు బాటకు కాస్త సమయం పడుతోందన్నారు. మేము నీలా అధికారాన్ని అడ్డం పెట్టుకుని.. దౌర్జన్యాలు, దోపిడీలు చేయలేద న్నారు. నన్ను చూసి ప్రజలు, టీడీపీ నాయకులు భయపడటం లేదని.. తప్పు చేసి నీలాగా తప్పించుకుని తిరుగుతున్న వారే భయపడుతున్నా రన్నారు. తప్పులు చేసి, దౌర్జన్యాలు, బెదిరింపులకు పాల్పడే వారికి ఎప్పటికీ నేను నా కుమారుడు సింహ స్వప్నమేనని.. ఇందులో ఎలాంటి మార్పు ఉండదన్నారు. అది మాకు పరిటాల రవి నుంచి వారసత్వంగా వచ్చిందన్నారు. మేము ఎవర్నైనా బెదిరించి ఉంటే చూపించాలని సవాల్ విసిరారు. రైతుల గురించి ప్రేమ ఒలకబోస్తున్న నువ్వు ఐదేళ్లలో ఎందుకు పేరూరు ప్రాజెక్టు విషయంలో ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదని నిలదీశారు. రాక్రీట్ సంస్థ ద్వారా పేదలు, ప్రభుత్వ సొమ్ముదోపిడీ చేసి.. ఇప్పుడు తగుదనమ్మా అంటూ బయలుదేరావని విమర్శలు చేశారు. ఇప్పటికైనా హత్యారాజకీయాలు,రెచ్చగొట్టేచర్యలు మానుకుని.. ప్రజలకు ఏం చేస్తున్నామన్న దానిపై మాట్లాడితే బాగుంటుందని సునీత హితవు పలికారు.

**మహిళల్ని కించపరిచిన వారికి పరామర్శలా :** మాట్లాడితే విలువలు - విశ్వసనీయత అనే జగన్ రెడ్డి ఒక మహిళా ఎమ్మెల్యేను సభ్య సమాజం తలదించుకునేలా ఒక వ్యక్తి మాట్లాడితే.. అతన్ని పరామర్శించేందుకు నెల్లూరు జిల్లాకు వెళ్లారని ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం వ్యక్తం చేశారు. మాజీ ఎమ్మెల్యే ప్రసన్నకుమార్ రెడ్డిని ఎందుకు పరామర్శించేందుకు వెళ్లావో సూటిగా సమాధానం చెప్పగలవా అంటూ నిలదీశారు. పైగా అక్కడికి వెళ్లి నిస్సిగ్గుగా ప్రభుత్వంపై నిందలు వేసిన జగన్ రెడ్డి తీరు చూసిన మహిళలు అసహ్యించుకున్నారన్నారు. మహిళలను గౌరవించలేని వైసీపీ పార్టీని చూసి ప్రజలు చీదరించుకుంటున్నారని.. ఒక్కసారి ఆత్మ విమర్శ చేసుకోవాలన్నారు. ఆస్తి కోసం తల్లి, చెల్లి మీద వేసిన కేసులో విజయం సాధించిన వీరుడు లా కనీసం మానవత్వం లేకుండా ప్రచారం చేసుకుంటున్న నీకు విలువలు, విశ్వసనీయత ఉన్నాయా అని నిలదీశారు. సాక్షి పత్రికలో వస్తున్న వార్తలు చూస్తుంటే జనం అసహ్యించుకుంటున్నా రని.. ఇది విలువలు గురించి మాట్లాడే భారతి రెడ్డికి తెలుసా అని ప్రశ్నించారు. బంగారు పాళ్యంలో రైతుల కష్టం మామిడి కాయలు దొంగలించి, తొక్కించిందే చాలక మద్దతు ధర లేక రైతులు పారబోశారంటూ తప్పుడు ప్రచారం చేశారన్నారు. పరిశ్రమలకు భూములు కేటాయించినా, ఉచితంగా ఇసుక సరఫరా చేస్తున్నా, మద్యం కుంభకోణంలో వైసీపీ నాయకులు అడ్డంగా నోట్ల కట్టలతో దొరికినా, అరాచకాలతో ఐదేళ్లు వైసీపీ నేతలు పేట్రేగిపోయినా ఒక్క రోజైనా మీ పత్రికలో వార్త వచ్చిందా అంటూ నిలదీశారు. అసలు జగన్ రెడ్డి మొదలుకొని ఆ పార్టీకి సంబంధించిన కరపత్రిక సాక్షి వరకు ఆ పార్టీలో వారికి ఎవరికీ విలువలు, విశ్వసనీయత లేవని సునీత అన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను జైలుల్లా మార్చడమే లోకేష్ లక్ష్యమా ?



- ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వ విద్యను నిర్వీర్యం చేయడానికే నారా లోకేష్‌కి విద్యా శాఖ మంత్రి కట్టబెట్టారు
- కార్పొరేట్ విద్యాసంస్థలను కాపాడేందుకే తెచ్చిన జీఓను రద్దు చేయాలి
- అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి

**అనంతపురం, ఆగస్టు 3 మనంన్యూస్ :** ప్రభుత్వ పాఠశాలలను జ్కెలుల్లా మార్చడమే మంత్రి నారా లోకేష్ లక్ష్యమా అని అఖిల భారత విద్యార్థి బ్లాక్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి పేర్కొన్నారు. ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఏపీ పాఠశాల విద్యామండలి ఈనెల 1వ తేదీన జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం తల్లిదండ్రులు, స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు మినహాయిస్తే ఇతర వ్యక్తులు, సంస్థలు పాఠశాల ప్రాంగణంలోకి ప్రవేశించడం, తరగతి గదుల్లోకి వెళ్లడం, విద్యార్థులతో సంభాషించడం నిషేధించబడిరదని, ఈ ఉత్తర్వులు విద్యార్థులు, ఉపాధ్యాయుల స్వేచ్ఛను, ప్రజాస్వామ్య హక్కులను హరించి, పాఠశాలలను జ్కెళ్లుగా మార్చేలా ఉన్నాయన్నారు. అంతేకాక ఈ ఉత్తర్వులు విద్యార్థి సంఘాలను నియంత్రించడం, వాటి గొంతును అణచివేయడం లక్ష్యంగా పెట్టుకున్నాయని, కనుక ఈ ఉత్తర్వులను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం విద్యార్థులు నిరుద్యోగుల ద్వారా అధికారంలోకి వచ్చి, కార్పొరేట్ విద్యాసంస్థలను శ్రీచైతన్య, నారాయణ, భాష్యం వంటి విద్యాసంస్థలను కాపాడడం కోసం ప్రభుత్వ పాఠశాలలోకి వెళ్లడానికి లేదని చెప్పి జీవో తీసుకురావడం చాలా సిగ్గుచేటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో విలీనం పేరుతో అనేక ప్రాథమిక పాఠశాలలను అన్యాయంగా మూసివేస్తున్నారని, చాలా ప్రభుత్వ పాఠశాలలు సరైన భవనాలు, ఆటస్థలాలు, కాంపౌండ్ గోడలు, తగిన సంఖ్యలో ఉపాధ్యాయులు, కనీస సౌకర్యాలు లేక సంక్షోభంలో ఉన్నాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. అదే సమయంలో ప్రైవేట్ - కార్పొరేట్ పాఠశాలలు ఆటస్థలం, గాలి, వెలుతురు లేని ఇరుకైన భవనాల్లో ప్రభుత్వ అనుమతి లేకుండా లేదా అనుమతులతో నడుస్తూ యూనిఫామ్‌లు, షూలు, ఐడీ కార్డులు, పుస్తకాల పేరుతో అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని. శ్రీ చైతన్య, నారాయణ, భాష్యం వంటి ఈ పాఠశాలలు కూటమి ప్రభుత్వ నాయకుల పరోక్ష నియంత్రణలో ఉంటూ, విద్యను వ్యాపారంగా మార్చి, అధిక ధరలకు పుస్తకాలు అమ్మడం, ఫీజుల దోపిడీని కొనసాగిస్తున్నాయని. విద్యార్థి సంఘాలు ఈ అన్యాయాలను ప్రశ్నించడం, సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు చేపట్టడం ప్రభుత్వానికి సహించరానిదిగా మారిందిని వారు ధ్ధయ్యా బట్టారు. ఈ ఉత్తర్వుల ద్వారా విద్యార్థి సంఘాలను అణచివేసి ప్రైవేట్ - కార్పొరేట్ యాజమాన్యాల దోపిడీకి, విద్యాధికారుల ఇష్టారాజ్యానికి అడ్డు లేకుండా చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తోందని, అలాగే ,ఇది చాలా దారుణం అని వారు వాపో యారు. నిజంగా కూటమి ప్రభుత్వానికి ప్రభుత్వ విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని ఉంటే రాష్ట్రంలో పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్న కార్పొరేట్ విద్యా సంస్థలను నియంత్రించాలని, కార్పొరేట్ విద్యా సంస్థల్లో (నారాయణ చ్కెతన్య, భాష్యం) విద్యార్థులు చేసుకుంటున్న ఆత్మహత్యలపై సమగ్ర మైన విచారణ జరపాలని, అటువంటి ప్రయత్నాలు చేయకుండా కేవలం విద్యార్థి సంఘాల గొంతులు నొక్కే ప్రయత్నం చేస్తే.. రాష్ట్రంలోని విద్యార్థి సంఘాలు ఏకమై ఐక్య ఉద్యమ కార్యచరణ తీసుకుంటాయని, కూటమి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పే విధంగా విద్యార్థి ఉద్యమం ఉంటుందని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో ఇంతియాజ్, నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీలో డ్రైవర్లకు దరఖాస్తుల ఆహ్వానం

**కళ్యాణదుర్గం ఆగస్టు 03 మనం న్యూస్ :** కళ్యాణదుర్గం ఆర్టీసీ డిపోలో రోజువారి డ్రైవర్లుగా పనిచేసేందుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు డిపో మేనేజర్ రామచంద్ర శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. లైసెన్స్ ఆధార్ కార్డ్ ఆర్డిఓ నుంచి లైసెన్స్ క్లియరెన్స్ పత్రం రెండు ఫోటోలతో సోమవారం మేనేజర్ కార్యాలయంలో ఇవ్వాలని తెలియజేశారు



# విద్యార్థుల సమస్యలు అణగదొక్కేందుకేనా జీవో జారీ..?




- రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా ఎన్డీఏ ప్రభుత్వం కొత్త జీవో
- ప్రభుత్వ ఉత్తర్వులు ప్రజాస్వామ్య విరుద్ధం
- విద్యార్థులను రాజకీయాలకు దూరం చేసేందుకే ప్రభుత్వం కొత్త జీవో
- పాఠశాలల్లో విద్యార్థి సంఘాల ప్రవేశాన్ని నిషేధించిన ప్రభుత్వ ఉత్తర్వులను అంబేద్కర్ విగ్రహం దగ్ధం చేసిన ఏఐఎస్ఎఫ్ నాయకులు
- ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోకపోతే రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి ఉద్యమాలు తప్పవని హెచ్చరిక
- ఏఐఎస్ఎఫ్ అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి కుల్లాయిస్వామి

**అనంతపురం, ఆగస్టు 3 మనంన్యూస్ :** విద్యార్థుల హక్కులను హరించేలా పాఠశాలల్లో విద్యార్థి సంఘాలు, ఇతర రాజకీయ పార్టీలు ప్రవేశించకుండా నిషేధిస్తూ ప్రభుత్వం శుక్రవారం విడుదల చేసిన ఉత్తర్వులను అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) అనంతపురం జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శి హనుమంతురాయుడు, కుల్లాయి స్వామి తీవ్రంగా ఖండిరచారు. అనంతపురం నగరంలో అంబేద్కర్ విగ్రహం ఎదుట ఉత్తర్వులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి సంఘాలు రాజకీయం కోసం కాదని, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి, హక్కుల కోసం, విద్యారంగంలో ఉన్న అన్యాయాలపై పోరాటాలు నిర్వహిస్తాయని పేర్కొన్నారు. ఈ పద్ధతిలో విద్యార్థి సంఘాలపై నిషేధం విధించడం ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని అణగదొక్కే చర్య అని ఆరోపించారు. ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థుల సమస్యలుబయటకురానీయకుండా అనగదొక్కెందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవో తీసుకువచ్చిందని మం డిపడ్డారు. ప్రభుత్వం పాఠశాలలో విద్యార్థులకు పెడుతున్న ఆహారం నాణ్యంగా ఉందా.. ప్రతి సబ్జెక్టులకు టీచర్లు ఉన్నారా.. మరుగుదొడ్లు సరిగా ఉన్నాయా.. టీచర్స్ విద్యార్థులకు పాఠాలు బోదిస్తున్నారా.. కేజీబీవీ గురుకుల మోడల్ స్కూల్లో విద్యార్థులకు న్యాయమైన ఆహారం దొరుకుతా ఉందా.. ఇలాంటి అంశాలపై విద్యార్థి సంఘాల నాయకులు, సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు నిర్వహిస్తారని, ఆ సమస్యలు తెలుసుకోకుండా ఉండడానికి ఈ జీవో తీసుకువచ్చి అవినీతి అక్రమాలను పెంచి పోషిస్తుందని రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డారు. విద్యార్థి సంఘాల నాయకుల పోరాట ఫలితంగా రాష్ట్రంలో చాలా ప్రభుత్వ విద్యాసంస్థలు, ప్రభుత్వ హాస్టల్లో, ప్రభుత్వ గురుకుల కేజీబీవీ మోడల్ స్కూల్లో ఏర్పాటు చేశారంటే విద్యార్థి సంఘాల నాయకులు చేసిన పోరాటమే అని పేర్కొన్నారు. నేడు ప్రత్యక్ష రాజకీయాల్లో ఉన్న చాలా మంది ప్రజాప్రతినిధులు గతంలో తమ బాల్యంలో విద్యార్థి నాయకులుగా పని చేసే విద్యార్థుల సమస్యల కోసం పోరాటం చేసిన విషయాన్ని మీరు మర్చిపోయారా.. అని ప్రశ్నించారు. విద్యార్థులకు నాయకత్వ లక్షణాలు, ప్రజా జీవితంపై అవగాహన, హక్కులు, బాధ్యతలను విద్యార్థి సంఘాలు తెలియచేస్తాయని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వులు విద్యార్థి హక్కులపై దాడిగా భావిస్తూ, తక్షణమే వెనక్కి తీసుకోవాలని, లేకపోతేరాష్ట్రవ్యాప్తంగాతీవ్రమైనవిద్యార్థి ఉద్యమాలు చెప్పడతామని హెచ్చరించారు. ఈ నిర్ణయం ప్రభుత్వ నియంతృత్వ ధోరణిని ప్రతిబింబిస్తోందని, ఇది విద్యార్థుల అభివృద్ధికి పూర్తిగా విరుద్ధమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ జీవో ఎవరి కోసం..ఎవరిబాగుకోసంతీసుకువచ్చారో తెలపాలని డిమాండ్ చేశారు. తక్షణమే రాష్ట్రప్రభుత్వం పునరాలోచించుకొని ఈ జీవోను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఈ జీవో రద్దు చేసే వరకు పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్షులు మంజునాథ్, నగర కోశాధికారి నాని, సహాయ కార్యదర్శి సమీర్, నాయకులు తరుణ్, కార్తీక్, యశ్వంత్, అక్బర్, సురేష్, ఉమేష్, భీమేష్ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామికి విశేష పూజలు

– భక్తులతో కిటకిటలాడిన హేమావతి శైవ క్షేత్రం



**అమరాపురం,ఆగస్టు 03, మనంన్యూస్:** అతిపురాతనమైన నొళంబరాజులు పరిపాలించిన ప్రసిద్ధి గాంచిన శైవ క్షేత్రమైన అమరాపురం మండలం హేమావతి శ్రీ హెంజేరు సిద్దేశ్వర స్వామికి శ్రావణమాసం రెండవ ఆదివారం సందర్భంగా విశేష ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయం ప్రధాన అర్చకులు సిద్దలింగేశ్వర, శివకుమార్,కుమార్ స్వాములు తెలిపారు.ఉదయం స్వామి వారికి ఉదయం పంచామృతభిషేకం, రుద్రాభిషేకం తదితర అభిషేక ములు జరిపి,వివిధ పూలతో ప్రత్యేక అలంకరణ చేసి,నైవేద్యం సమర్పించి మహా మంగళ హారతి,తీర్థ ప్రసాదం వినియోగించారు.స్వామి వారి సన్నిదానంలో పలు శుభ వివాహాలు కూడా జరిగాయి. భక్తులకు, యాత్రికులకు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా దేవాలయం ధర్మకర్త కె.కరేగౌడ్ తాగునిటీ సౌకర్యం,తదితర ఏర్పాట్లు చేయడంతో భక్తులు,యాత్రికులు ధర్మకర్త,అర్చకులకు ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఈ ప్రాంత వాసులే కాక కర్నాటక,తెలంగాణ,ఉమ్మడి అనంతపురము జిల్లాలకు చెందిన వివిధ ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# వాహనాల తనిఖీలు



**అనంతపురం ట్రైన్ ఆగస్టు 3 మనంన్యూస్** : జిల్లా వ్యాప్తంగా పోలీసులు వాహనాల ఆదివారం సాయంత్రం తనిఖీలు చేపట్టారు. జిల్లాలో ప్రజల భద్రత,రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ కోసం పోలీసులు విజిబుల్ పోలీసింగ్ నిర్వహించారు. ప్రతి రోజు సాయంత్రం జిల్లా వ్యాప్తంగా విజిబుల్ పోలీసింగ్‌లో భాగంగా వాహనాల తనిఖీలు, ఫుట్ పెట్రోలింగ్ లు చేపట్టారు. రోడ్లపై ఆకతాయిలు మహిళల పట్ల ఎవరైనా ఈవిటీజింగ్ , చేసేవారిపై ప్రత్యేక దృష్టిసారించారు. ప్రధానంగా రోడ్డు భద్రతా నిబంధనలపై అవగాహన చేశారు. హెల్మెట్ / సీట్ బెల్టు ధరించాలని, డ్రంకన్ డ్రైవింగ్ లకు దూరంగా ఉండాలని సూచించారు. వాహనాల పైన ఎవరు కూర్చోరాదని హెచ్చరించారు.అదేవిధంగా రోడ్డు సేఫ్టీ ఉల్లంఘనలపై చర్యలు తీసుకున్నారు. రోడ్డుప్రమాదాలు జరగకుండా పోలీసులు పలు జాగ్రత్తలు సూచనలు చేశారు.



# ఘనంగా అర్బన్ బ్యాంక్ 109వ మహాజన సభ



**అనంతపురం, ఆగస్టు 3 మనంన్యూస్ :** నగరంలోని శ్రీకృష్ణదేవరాయ భవన్‌లో అనంతపురం కో–ఆపరేటివ్ అర్బన్ బ్యాంక్ 109వ మహాజన సభను అర్బన్ బ్యాంకు చైర్మన్ జెఎల్.మురళీధర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా జిల్లా ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ ముంటిమడుగు కేశవరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ వెంకటేష్, జిల్లా కో–ఆపరేటివ్ అధికారిని అరుణ్ కుమారిలు హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ జెఎల్ మురళీధర్ మాట్లాడుతూ.. అర్బన్ బ్యాంక్ అనంతపురం ప్రజల ఆర్థిక పురోగతికి ఎంతగానో దోహదపడుతుందని, పేద, మధ్యతరగతి కుటుంబాలు బ్యాంకింగ్ సేవలు వినియోగించుకోవడానికి సామాన్యులకు అత్యంత చేరువుగా బ్యాంక్ కార్యకలాపాలు అందజేస్తున్నాయన్నారు. పేద, మధ్యతరగతి కుటుంబాలలో ఆర్థిక వెలుగులో నింపడానికి మా పాలకవర్గం సిబ్బంది ఎల్లవేళలా కృషి చేస్తున్నారని, బ్యాంక్ ఎన్‌పిఏ '0'శాతం కలిగి ఉందని, బ్యాంక్ యొక్క 2024/25 సంవత్సరానికి గాను బ్యాంక్ షేర్ హోల్డర్లకు డివిడెంట్‌ను 9.5శాతం ప్రకటించడం జరిగిందన్నారు. ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడానికి నెఫ్ట్, ఆర్టిజిఎస్‌తోపాటు త్వరలోనే ఏటీఎం కార్డు సదుపాయాలను అందజేస్తున్నామని ఆయన తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఏడీసీసీ బ్యాంక్ చైర్మన్ కేశవరెడ్డి, డీసీఎంఎస్ చైర్మన్ ఎన్.వెంకటేష్, జిల్లా కో–ఆపరేటివ్ అధికారిని అరుణ్ కుమారిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతూ వారిని సన్మానించారు.



ముఖ్య అతిథులు మాట్లాడుతూ.. అర్బన్ బ్యాంక్ కొనసాగిస్తున్న బ్యాంకింగ్ కార్యకలాపాలు అభినందనీయమన్నారు.జిల్లాలో అనేక జాతీయ బ్యాంకుల సైతం అర్బన్ బ్యాంక్ పోటీలు పడి అగ్రస్థానంలో కొనసాగుతోందని, భవిష్యత్తులో కూడా అర్బన్ బ్యాంక్ సేవలో ఇలాగే ఉండాలని వారు కొనియాడారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు సీఈఓ ఎం విజయభాస్కర్, వైస్ చైర్మన్‌లు వడ్డే సుబ్రహ్మణ్యం, చంద్రశేఖర్, బ్యాంకు డైరెక్టర్లు సుంకర రమేష్, కృష్ణకుమార్, బి.రమణయ్య, గోల్డ్ బాషా, రోళ్ళ భాస్కర్,జె.రామాంజనేయులు,ఎల్.అనిల్ నాయుడు బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

# ప్రజా స్వామ్యాన్ని గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ పోరాటంనకు పాటుపడుతుంది

– కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి



**మడకశిర,ఆగస్టు 03,మనంన్యూస్:** భారత దేశంలో ప్రజాస్వామ్యాన్ని గెలిపించేందుకు కాంగ్రెస్ పార్టీ అన్నివిధాలుగా పోరాటంనకు పాటుపడుతుందని కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి తెలిపారు. పార్లమెంట్ ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ పార్టీ ఆదినాయకులు రాహులు గాంధీ ప్రసంగం ఎంతో అమోఘమన్నారు. ఆధ్వర్యంలో న్యూ ఢిల్లీలో జరిగిన ఎఐసిసి డిపార్ట్మెంట్ నిర్వహించిన వార్షిక లీగల్ కాన్ క్లేవ్ ప్రారంభం సమావేశంలో అయన పాల్గొన్నారు.ఈసందర్భంగాఅయన మాట్లాడుతూ దేశ సమగ్రత, సామాజిక, సమైక్యత పట్ల కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ నాయకత్వంలోకాంగ్రెస్‌పార్టీచేస్తున్న పోరాటంఅభినందించదగ్గవిషయమ న్నారు. దేశానికీత్వరలోనేమంచిరోజులు వస్తున్నా యని పెద్దాయనతనఆశభావంవ్యక్తం చేసారు.

